క్లుప్తంగా

చెక్‌పోస్టుల వద్ద సీసీ కెమెరాలు


చెక్‌పోస్టు సిబ్బందికి సూచనలిస్తున్న డీఎస్పీ రవీంద్రనాథ్‌రెడ్డి

మహానంది: ఎన్నికల నేపథ్యంలో ప్రతి చెక్ పోస్టు వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు నంద్యాల డీఎస్పీ రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. మహానంది మండలం గాజులపల్లె సమీపం లోని ఆంజనేయపురం వద్ద ఉన్న చెక్‌పోస్టు వద్ద ఆదివారం వాహనాల తనిఖీలను పరిశీ లించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. సీఐ శివకుమార్‌రెడ్డి, ఎస్‌ఐ నాగేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తే చర్యలు తప్పవు

పాములపాడు: అక్రమంగా డబ్బు, మద్యం వంటివి తరలిస్తే చర్యలు తప్పవని ఆత్మకూరు రూరల్ సీఐ నాగభూషణ్ హెచ్చరించారు. ఆది వారం మండల కేంద్రంలోని కేజీ రోడ్డుపై ఎస్‌ఐ అశోక్, ప్రత్యేక పోలీసు బలగాలతో చేపట్టిన వాహనాల తనిఖీని పరిశీలించారు.

3న తర్తూరు జాతరపై సమావేశం

జూపాడుబంగ్లా: ఏప్రిల్ 16 నుంచి ప్రారంభ మయ్యే తర్తూరు జాతర నిర్వహకు సంబంధిం చి ఈనెల 3న వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించనున్నట్లు సర్పంచ్ పీఎం నాగిరెడ్డి, కార్యదర్శి ఖాజా ఆదివారం తెలి పారు. రాష్ట్ర వ్యాప్తంగా పేరొందిన తర్తూరు శ్రీలక్ష్మీరంగనాథస్వామి వారి జాతరకు రాష్ట్ర నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివస్తారు. జాతరలో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, పారిశుద్ధ్యం, శాంతిభ ద్రతల పర్యవేక్షణ, నాటుసారా, విద్యుత్ సౌక ర్యం, మద్యం విక్రయాల నివారణ, బస్సుసౌ కర్యం వంటి ఏర్పాట్ల విషయమై ఆయాశాఖల అధికారులతో చర్చించి తగిన నిర్ణయాలు తీసు కోనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమానికి అన్నిశాఖల అధికారులు హాజరుకావాలని కోరారు.

అనాథ శవానికి అంత్యక్రియలు


అనాథ శవానికి అంత్యక్రియలు నిర్వహిస్తున్న అధికారులు

ఆత్మకూరు: మండలంలోని కరివేన గ్రామ సమీపంలో అనాథ శవానికి అధికారులు ఆది వారం అంత్యక్రియలు నిర్వహించారు. కొద్దికా లంగా ఆత్మకూరు పట్టణంలో సంచరిస్తున్న అనాథ వ్యక్తి పట్టణ శివారు నుంచి కరివేన దారిలో మృతి చెందాడు. స్థానికులు అధికారు లకు సమాచారం అందించారు. మున్సిపల్ కమిషనర్ హరిప్రసాద్, సీఐ లక్ష్మీనారాయణ, కరివేన సర్పంచ్ మాణిక్యమ్మ, టౌన్‌ప్లాన్ ఆఫీసర్ జీవన్, సిబ్బందితో కలిసి మృతదేహా నికి అంత్యక్రియలు నిర్వహించారు.

సారా స్వాధీనం

మహానంది: పచ్చర్ల నుంచి కొనుగోలు చేసి సారా తీసుకెళ్తున్న ఒకరిని అదుపులోకి తీసుకు ని, ఇరవై లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ నాగేంద్రప్రసాద్ తెలిపారు. రుద్రవరం మండలం చిన్నయ్యస్వామి చెంచుగూడెంకు చెందిన మేకల చిన్నయ్య పచ్చర్లలో ఆదివారం 20లీటర్ల సారా కొనుగోలు చేసి తీసుకెళ్తుండగా చెక్‌పోస్టు వద్ద పోలీసులు అదుపులోకి తీసుకు న్నారన్నారు. కేసు నమోదు చేసుకుని అరెస్ట్ చేసినట్లు చెప్పారు.

కుమారస్వామికి షష్ఠి పూజలు



పూజలందుకుంటున్న కుమారస్వామి

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల శ్రీభ్రమ రాంబామల్లికా ర్జునస్వామివార్ల ఆలయ ప్రాం గణంలోని కుమారస్వామి ఉపాలయంలో షష్ఠిని పరస్క రించుకుని లోక కల్యాణార్థం ఆదివారం ఆలయ అధికా రులు, అర్చకులు విశేష క్రతువులను నిర్వహిం చారు. కుమారస్వామికి అభిషేకము, సుబ్రహ్మ ణ్య, అష్టోత్తరము చేసిన అనంతరం స్తోత్రపా రాయణాలు చేశారు. స్వామివారికి పంచామృ తాలు, వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్య క్రమం నిర్వహించారు.

పొగాకు షెడ్డు దగ్ధం

మహానంది: బండిఆత్మకూరు మండలం ఎర్ర గుంట్ల గ్రామంలో ప్రమాదవశాత్తు పొగాకు షెడ్డు దగ్ధమైన ఘటన ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన కాల్లూరి సుధా కర్ రెండెకరాల పొగాకు దిగుబడిని షెడ్డులో నిల్వ చేసుకున్నాడు. ప్రమాద వశాత్తు నిప్పం టుకోడవంతో దిగుబడి మొత్తం కాలిపోయిం ది. నంద్యాల అగ్నిమాపక కేంద్రం సిబ్బంది గ్రామానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. ప్రమాదంతో సుమారు రూ.4లక్షలు నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు సుధాకర్ కన్నీటి పర్యంతమయ్యారు.


జూపాడుబంగ్లా ఆర్బీకేలో రైతుల కోసం ఏర్పాటు చేసిన మినీలైబ్రరీ



భూసార పరీక్షలు చేసేందుకు వీలుగా కేంద్రానికి మంజూరైన యంత్రం


తర్తూరు ఆర్బీకేలో రైతులకు అందుబాటులో ఉంచిన ఎరువులు

అన్నదాతలకు అండగా ఆర్బీకేలు

- ఉన్న ఊళ్లోనే రైతులకు 42రకాల సేవలందిస్తున్న రైతు భరోసా కేంద్రాలు
- అందుబాటులో నాణ్యమైన రాయితీ విత్తనాలు, ఎరువులు, యంత్రాలు
- ఈ- క్రాప్, ఉచిత పంటల బీమా నమోదు
- దిగుబడులు విక్రయించుకునే సౌకర్యం



తాటిపాడు గ్రామంలోని రైతు భరోసా కేంద్రం



జూపాడుబంగ్లా: చంద్రబాబునాయుడు వ్యవ సాయం దండగంటే.. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వ్యవసాయాన్ని పండుగగా మార్చారు. ఉన్న ఊళ్లోనే రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి అన్నదాతలకు అన్నిరకాల సేవలు అందిస్తున్నారు. సబ్సిడీపై నాణ్య మైన విత్తనాలు, ఎరువులు, మందులను అందజేస్తున్నారు. ప్రతిఏటా ఖరీఫ్, రబీ సీజ న్‌లలో రైతులు సాగుచే సిన పంటలను ఈక్రాప్ బుకింగ్, ఉచిత పంటల బీమా, పం డించిన ధాన్యానికి గిట్టు బాటు ధరలు కల్పించి రైతుల మోములో ఆనందాన్ని చవిచూశారు.

రైతులకు అండగా..

చంద్రబాబు పాలనలో రాయితీ విత్తనాలు, ఎరు వులు కావాలన్నా, పంటల బీమా, పంట నష్టపరి హారం వంటివి నమోదు చేసుకోవాలంటే రైతులు పనులను వదులుకొని వ్యయ, ప్రయాసాలకోర్చి మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన దుస్థితి ఉండేది. దీం తో సకాలంలో రైతులకు విత్తనాలు, ఎరువులు అం దక కర్నూలు, నందికొట్కూరు, నంద్యాల, ఆత్మ కూరు వంటి ప్రాంతాలకు వెళ్లి తెచ్చుకోవాల్సి వచ్చేది. అయినా నాణ్యమైన విత్తనాలు, ఎరువులు లభించక సాగుచేసిన పంటలు చేతికందక తీవ్రం గా నష్టపోయేవారు. ప్రజాసంకల్పయాత్రలో రైతుల కష్టాలను కళ్లారా చూసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక వారికి అండగా నిలిచారు. గ్రామాల్లోనే రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటుచేసి విత్తనాలు, ఎరువులు, పురుగు మం దులకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉన్న ఊళ్లోనే సబ్సిడీపై అందజేసేలా ఏర్పాటు చేశారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రస్తుతం 42రకాల సేవలను రైతులకు అందజేస్తున్నారు.

ఆర్బీకేలకు నూతన భవనాలు

నందికొట్కూరు నియోజకవర్గంలోని ఆరు మండ లాల్లో 72 ఆర్బీకేలు ఉండగా, జూపాడుబంగ్లా మం డలంలో 11 రైతు భరోసా కేంద్రాలు ఉన్నాయి. వాటి ద్వారా రైతులకు అగ్రికల్చర్, హార్టికల్చర్, సెరి కల్చర్, పశుసంవర్ధక, మత్స్యశాఖలకు సంబంధిం చి 42రకాల సేవలను రైతులకు ఇప్పటిదాకా అంది స్తున్నారు. ప్రతి గ్రామంలో ఆర్బీకేలకు సొంత భవనాలు నిర్మించేందుకుగాను వైఎస్సార్ ప్రభుత్వం ఒక్కో భవనానికి రూ.21.80లక్షల చొప్పున 72 ఆర్బీకేలకు రూ.15.70కోట్ల నిధులతో భవనాలు నిర్మించారు.

ఆధునిక పద్ధతులపై శిక్షణ

రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు ఆధునిక వ్యవ సాయ పద్ధతులతో పాటు యాంత్రీకరణపై శిక్షణ ఇస్తున్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాలకు చెందిన అధికారులు, శాస్త్రవేత్తలు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై రైతులకు ఎప్పటికప్పుడు శిక్షణ ఇస్తారు. ఈ కేంద్రాల్లో దృశ్య, శ్రవణ మాధ్య మాలతోపాటు మినీ భూసార పరీక్షా ల్యాబ్, విజ్ఞాన ప్రదర్శనలు, మినీ లైబ్రరీ వంటివి రైతులకు అం దుబాటులో ఉన్నాయి. వీటితో పాటు సహజ ప్రకృ తి ఉత్పత్తుల తయారీ, ప్రదర్శించటం జరుగుతుం ది. ఆసక్తి ఉన్న రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించి, శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.

ఇబ్బందులు తొలగాయి



గ్రామాల్లో రైతు భరోసా కేం ద్రాలు ఏర్పాటు చేశాకా రైతుల కష్టాలు దాదాపుగా తీరినట్లయ్యాయి. గతంలో విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల కోసం పట్టణాలకు వెళ్లాల్సి వచ్చేది. ప్రస్తుతం ఆర్బీకేల్లో నమోదు చేసుకోవడం ద్వారా ఎలాంటి ఇబ్బందుల్లే కుండా ఉన్న ఊళ్లోనే విత్తనాలు, ఎరువులు పొందే అవకాశం ఏర్పడింది.

– పీఎం నాగిరెడ్డి, రైతు, తర్తూరు సర్పంచ్

ఆర్బీకేల వల్ల శ్రమ తప్పింది



గ్రామాల్లో రైతు భరోసా కేం ద్రాలు ఏర్పాటు చేయడం తో శ్రమ తప్పింది. ప్రతి ఏటా ఖరీఫ్, రబీ సీజన్‌లలో పంట నమోదు, పంటల బీమా, నష్ట పరిహారం మం జూరు, విత్తనాలు, ఎరువుల కోసం మండల కేం ద్రానికి వెళ్లాల్సిన అవసరం లేకుండా ఉన్న ఊళ్లో సమయం వృథాకాకుండా పనులు చేసుకుం టున్నాం. గ్రామాల్లో ఆర్బీకేలు ఏర్పాటు చేయటం వల్ల ఎంతో ప్రయోజనకరంగా ఉంది.

– చెన్నారెడ్డి, రైతు, తూడిచెర్ల

గిట్టుబాటు ధరకు ధాన్యం కొనుగోలు

రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంతో పాటు ఆర్బీకేల ద్వారా కొనుగోలు కేం ద్రాలు ఏర్పాటు చేసి రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయటం జరుగుతుంది. పండ్లతోటల పెంపకం, పశుసంవర్ధకశాఖ ద్వారా రైతులకు వర్తించే పలురకాల పథకాలను ఆర్బీకే ద్వారా అందిస్తున్నారు. పట్టుప రిశ్రమ సాగు వల్ల రైతులకు కలిగే లాభాలను వివరించి వారు మల్బరీసాగుపై ఆసక్తి కలిగేలా చేస్తున్నారు.

ఆలయాల్లో భక్తుల సందడి

మహానంది: మహానంది, ఓంకారం పుణ్యక్షేత్రాల్లో ఆదివారం భక్తుల సందడి నెలకొంది. సెలవురోజు కావడంతో పలు ప్రాంతాల భక్తులు ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామి, శ్రీ గంగా, ఉమా సమేత ఓంకారసిద్ధేశ్వరస్వామి వార్లను దర్శించుకుని అభిషేకం, కుంకుమార్చన పూజలు చేపట్టారు. ఉదయం నుంచి ఆలయ ప్రాం గణాల్లో భక్తులరద్దీ నెలకొంది. ఓంకారంలో భక్తులు కాశినాయన అన్నప్రసాద కేంద్రంలో అన్నప్రసా దాలు స్వీకరించి ఆలయ ప్రాంగణాల్లో సేదతీరారు.

కర్ణాటక భక్తులకు ఉచిత వైద్యశిబిరాలు


మందులు పంపిణీ చేస్తున్న వైద్యసిబ్బంది

ఆత్మకూరు: ఉగాది పర్వదినం సందర్భంగా శ్రీశైలం మహాక్షేత్రానికి కాలినడకన వెళుతున్న కర్ణాటక, మహారాష్ట్ర భక్తులకు పట్టణంలోను, మండలంలోని కరివేన, కృష్ణాపురం, వెంకటాపు రం, నాగలూటి పుణ్యక్షేత్రం వద్ద ఉచిత వైద్యశిబి రాలను ఏర్పాటు చేశారు. వైద్యాధికారులు పవ న్‌కుమార్, గోపాల్ మాట్లాడుతూ ఓఆర్‌ఎస్ ప్యాకెట్లతో పాటు బీపీ, షుగర్, ఇతర దీర్ఘకాలిక వ్యాధులకు కూడా ఉచితంగా మందులు అందజే స్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో వైద్యసిబ్బం ది, మస్తానయ్య, పద్మావతి, ఆశా వర్కర్లు తది తరులు పాల్గొన్నారు.

అబ్దుల్లాపురంలో అరుగు ప్రారంభం

వెలుగోడు: అబ్దుల్లాపురం గ్రామంలోని దళిత కాల నీలో నూతనంగా ఏర్పాటు చేసిన అరుగును ఆది వారం గ్రామ నాయకులు, సింగిల్ విండో చైర్మన్ వంగల నాగేశ్వర్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ వెంకట రామిరెడ్డి ప్రారంభించారు. గడప గడప కార్యక్రమంలో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి పర్య టించిన సమయంలో కాలనీ వాసులు వివాహ సమయంలో కూర్చోవడానికి స్థలం, అరుగు లేదని ఆయన దృష్టికి తెచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే అరుగు నిర్మాణానికి చర్యలు తీసుకున్నారు. అరుగు నిర్మాణానికి సహాయం చేసిన ఎమ్మెల్యేకు గ్రామ స్తులు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతి ఇంట్లో ఆనందమే వైఎస్సార్‌సీపీ లక్ష్యం


ఇస్కాల గ్రామంలో మహిళకు అభివాదం చేస్తున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్‌సుధీర్ దారా

- సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నే మళ్లీ సీఎం కావాలి
- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధీర్ దారా

పాములపాడు: రాష్ట్రంలో ప్రస్తుతం అమలులో ఉన్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరలా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాలని వైఎస్సార్‌సీపీ నందికొట్కూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధీర్ దారా అన్నారు. ఆదివారం మండలం లోని ఇస్కాల, బానకచెర్ల గ్రామాల్లో పర్యటించారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ప్రజల బాగోగులు అడిగి తెలుసుకున్నారు. తనను తాను పరిచయం చేసుకు న్నారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా అని ప్రభుత్వ తీరు గురించి ప్రజలను అడిగారు. ప్రజల నుంచి సానుకూల స్పందన రావడంతో ఈ పథ కాలు ఇలాగే కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి భారీ మెజార్టీతో వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. టీడీపీ నాయకులకు అధికారం తప్పా, ప్రజల బాగోగులు అవసరం లేదని అన్నారు. ఎన్నికల వేళ తప్పుడు హామీలతో మోసగించేందుకు వస్తారని, వారి కల్లబొల్లి మాటలు నమ్మొద్దని సూచించారు.

ఈస్టర్ వేడుకల్లో డాక్టర్ సుధీర్

మండలంలోని రుద్రవరం గ్రామ సమీపంలోని జెరూసలేం శాలలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి డాక్టర్ సు . ధీర్ దారా ఈస్టర్ పండును పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. భక్తులకు ఈస్టర్ పండుగ గురించి తెలియజేస్తూ అందరూ సంతోషం గా పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రభు వైన ఏసుక్రీస్తు చల్లని దీవెనలు ప్రజలందరి పై ఉం డాలని ప్రార్థించారు. కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు రామలింగేశ్వరరెడ్డి, విజయసిం హారెడ్డి, సర్పంచులు మౌలాలి, జయసుధ, చింతల నారాయణ, నాయకులు ఏవీ నారాయణరెడ్డి, మధుసూదన్‌రావు, శేషులు, బంగారం, మాలిక్, నాగిరెడ్డి, చౌడయ్య, రమణారెడ్డి, రామకృష్ణారెడ్డి, సొసైటీ చైర్మన్ గడ్డం క్రిష్ణారెడ్డి, కో ఆప్షన్ ముర్తు జావలి తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీపై పునః పరిశీలించాలి

- పంపిణీలో వలంటీర్లను దూరంగా ఉంచమనడం సరికాదు
- వృద్ధులు, వికలాంగులకు ఇబ్బందులు
- ఎథిక్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి

ఆత్మకూరు: పింఛన్ల పంపిణీలో వలంటీర్లను దూరంగా ఉంచాలని తీసుకున్న నిర్ణయంపై ఎన్ని కల కమిషన్ పునఃపరిశీలించాలని అసెంబ్లీ ఎథిక్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయం లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ అవ్వాతాతలను ఆప్యా యంగా పలకరిస్తూ ఠంచన్‌గా 1వ తేదీన వేకువజా మునే పింఛన్లు అందజేసే వలంటీర్లపై ఎన్నికల కమిషన్ నిర్ణయం సరికాదన్నారు. మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు, మాజీ ఎన్నికల అధికారి రమేష్‌కుమార్ ఆధ్వర్యంలో సిటిజన్‌ఫర్ డెమొక్రసీ పేరుతో ఎన్నికలు ముగిసే వరకూ వలంటీ ర్లతో పింఛన్ల పంచవద్దని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయించడం ఎంతవరకు సమంజస మన్నారు. ప్రతి నెల 1వ తేదీన పింఛన్ కోసం అవ్వాతాతలు, వికలాంగులు, వితంతువు ఆడపడ చులు ఎదురు చూస్తారని, నగదు చేతికందిన వెం టనే మందులు, నిత్యావసర సరుకులు, కూరగాయ లకు వినియోగించుకుంటారని చెప్పారు. సచివా లయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శుల ద్వారా పింఛన్ పంపిణీ చేస్తే చాలా ఆలస్యమవుతుందని, వలంటీర్లయితే సాయంత్రానికి 95శాతం పూర్తి చేస్తారన్నారు.


వలంటీర్లను చూస్తే టీడీపీ, జనసేనలకు దడ

పింఛన్లను స్వచ్ఛందంగా పంపిణీ చేస్తున్న వలం టీర్లను చూసి టీడీపీ నేత చంద్రబాబు, జనసేన నాయకుడు పవన్ కల్యాణ్‌లు జడుసుకుంటున్నా రని, పింఛన్ డబ్బులు ఇస్తే ఎక్కడ తమకు ఓటు వేయరని భయాందోళనకు గురవుతున్నారని ఎమ్మెల్యే తెలిపారు. 14 సంవత్సరాలు సీఎంగాను, 40 సంవత్సరాలు రాజకీయ అనుభవం ఉందని చెప్పుకుంటున్న చంద్రబాబునాయుడు ఎన్నికల కమిషన్‌కు వలంటీర్లపై ఫిర్యాదు చేయడం స్వార్థ రాజకీయ కోసమేనన్నారు. ఇది వలంటీర్లపై దాడి చేయడమేనని భావించాల్సి వస్తుందని, తప్పుడు సమాచారం ఇచ్చి వలంటీర్లను ఇబ్బందులకు గురి చేశారని చెప్పారు. ముఖ్యమంత్రిగా అధికారంలో ఉన్న సమయంలో ఎలాంటి హామీలు నెరవేర్చని చంద్రబాబు, మళ్లీ ఎన్నికలు రావడంతో తప్పుడు హామీలు ఇస్తున్నారని, వాటిని ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు.

టీడీపీలో సీనియర్ నాయకులకు అవమానం

మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి పార్టీ చేరికల విషయంలో పాత వారిని చేర్చుకుంటూ తప్పుదోవ పట్టిస్తున్నారని, 50 కుటుంబాలు చేరితే 500 కుటుంబాలు అని చెప్పుకోవడం సిగ్గు చేటని ఎమ్మెల్యే అన్నారు. టీడీపీలో 40 సంవ త్సరాల పాటు కొనసాగిన మాజీ మైనార్టీ కార్పొ రేషన్ చైర్మన్ అహమ్మద్ హుసేన్ త్వరలోనే వైఎ స్సార్‌సీపీలోకి రానున్నారని తెలిపారు. 40 సం వత్సరాలుగా టీడీపీని నమ్ముకున్న సీనియర్ నాయకుడిని అవమానించి దిగజారుడు రాజకీ యాలతో చివరకు ఆ పార్టీలో లేకుండా ఇతర పార్టీకి వెళ్లే దుస్థితి కల్పించారన్నారు. అలాంటి కార్యకర్తకే టీడీపీలో విలువ లేనప్పుడు చిన్న, పెద్ద నాయకులకు ఎక్కడ స్థానం ఉంటుంద న్నారు. టీడీపీ కండువా వేసుకొని మరుసటిరోజే తాను వైఎస్సార్‌సీపీలోకి వస్తామని వందల సం ఖ్యలో కార్యకర్తలు సమాచారం ఇస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ, మండల అధ్యక్షుడు రాజమోహన్‌రెడ్డి, సయ్యద్ మీర్, విజయచౌదరి, మోమిన్, మునీర్‌బాషా, బాలస్వామి యాదవ్, నాగేశ్వరరెడ్డి, రవినాయ క్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాపులను రక్షించేందుకు క్రీస్తు పునరుత్థానుడయ్యేను



సీఎస్ఐ టౌన్ చర్చిలో ప్రసంగిస్తున్న ఫాదర్ మురహరి ఐజాక్ శేఖర్, ప్రార్థనలో పాల్గొన్న క్రైస్తవులు

నందికొట్కూరు: పాపులను రక్షించేందుకు లోక రక్ష కుడు తిరిగి మూడో రోజు పునరుత్థానుడయ్యేనని రెవరెండ్ మైఖేల్ శ్యాంసుందర్‌బాబు అన్నారు. ఈస్టర్ పండుగను పురస్కరించుకొని ఆదివారం పట్టణంలోని చర్చీల్లో అర్ధరాత్రి, ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో ఫాదర్ జాన్‌బాబు, సీఎస్ఐ టౌన్ చర్చి కార్యదర్శి అమల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

ఈస్టర్ వేడుకల్లో బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, సుధీర్ దారా

నందికొట్కూరు రూరల్ : నందికొట్కూరు మండల పరిధిలోని బ్రాహ్మణకొట్కూరు గ్రామంలో ఏబీఎం సంఘం వారు ఆదివారం నిర్వహించిన ఈస్టర్ వేడుకల్లో రాష్ట్ర శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, నియో జకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దారా సుధీర్ పాల్గొ న్నారు. వారు గ్రామస్తులకు ఈస్టర్ పండుగ శుభా కాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల ఎం పీపీ మురళీకృష్ణారెడ్డి, గ్రామ సర్పంచ్ మరియమ్మ, మండలాధ్యక్షుడు రవియాదవ్, ఎంపీటీసీలు నాగే శ్వరరావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పాములపాడు: మండలంలోని అన్ని గ్రామాల్లో క్రైస్తవ సోదరులు ఈస్టర్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. రాత్రి నుంచి ఉదయం వరకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. జస్ట్ మినిస్ట్రీ వ్యవస్థాప కుడు బ్రదర్ సమ్సోన్ ఎర్రా దైవ సందేశాన్ని వినిపించారు.

కొత్తపల్లి: ముసలిమడుగు, కొత్తపల్లి, లింగాపురం, ఎర్రమఠం, సింగరాజు పల్లె, శివపురం, గువ్వలకుం ట గ్రామాలలో సీఎస్ఐ మండల సంఘం చైర్మన్ భరత్ దివాకర్ బాబు, గువ్వలకుంట్ల, వీరాపురం, కొత్తపల్లి, గుమ్మడాపురం గ్రామాలలోని ఆర్‌సీఎం చర్చీలలో ఫాదర్ జైనస్‌లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వ హించారు. పునరుర్థాన గీతాలతో ఈస్టర్‌ను జరుపు కొన్నారు.

పగిడ్యాల: మండలంలోని నెహ్రూనగర్, పాత, కొత్త ముచ్చుమర్రి, పగిడ్యాల, లక్ష్మాపురం, పడమర ప్రాతకోట, ఘణపురం తదితర గ్రామాల్లోని క్రైస్త వులు ఆదివారం పునరుత్థాన పండుగను ఘనంగా నిర్వహించారు. స్థానిక హెబ్రోన్ సంఘ కాపరి పాస్టర్ సౌందవరాజు ఈస్టర్ ప్రాముఖ్యతను వివ రించారు.

మిడుతూరు: మండల కేంద్రమైన మిడుతూరుతో పాటు ఉప్పలదడియ, కలమందలపాడు, మాసపేట, కడుమూరు, చౌట్కూరు, తలముడిపి, చెరుకుచెర్ల, తిఆమ్మపురం తదితర గ్రామాల్లో ఈస్టర్ పర్వదిన వేడుకలను ఆయా గ్రామాల్లోని ఏబీఎం, ఆర్‌సీఎం, సీఎస్ఐ చర్చిలలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆయా ప్రార్థన మందిరా లలో విచారణ గురువులు ఈస్టర్ పర్వదినం గురిం చి వివరించారు.

జూపాడుబంగ్లా: మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం భక్తిశ్రద్ధలతో ఈస్టర్ పండుగను జరు పుకున్నారు. క్రీస్తు పునరుత్థానాన్ని పురస్కరించు కొని ఆయా గ్రామాల్లోని చర్చీల్లో ఉదయం 5గం టల నుంచే ప్రార్థనలు నిర్వహించారు.

ఘనంగా ఈస్టర్ వేడుకలు

ఆత్మకూరు: పట్టణంలో ఆదివారం క్రైస్తవ సోదరులు ఈస్టర్ పండుగను ఘనంగా జరుపుకు న్నారు. పాస్టర్ ఐజక్‌బాబు క్రీస్తు సందేశం వినిపిం చారు. ఇందిరా నగర్‌లోని సీఎస్ఐ ప్రార్థనమంది రంతో పాటు ఎస్పీజీపాలెం, ఏబీఎం పాలెంలో యువకులు రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా పండుగ జరుపుకున్నారు.

శ్రీశైలంప్రాజెక్ట్: శ్రీశైలంప్రాజెక్ట్‌లోని అన్ని చర్చీల్లో ఈస్టర్‌ను పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఏబిఎం చర్చిలో సంఘ కాపరులు రెవరెం డ్.జి.కిరణ్‌కుమార్, జి.గ్రేస్‌కుమారి వాక్యోపదేశం చేశారు. సంఘకార్యదర్శి జి.ఇమ్మానుయేల్ ఆధ్వ ర్యంలో వేడుకలు జరుపుకున్నారు.

వెలుగోడు: పట్టణంలోని ఆర్‌సీఎం, ఏబీఎం, హోస న్న, తదితరల చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వ హించారు. సీఎస్ఐ డీనరీ చైర్మన్ మేకల రాజేంద్ర బాబు బైబిల్ సందేశాన్ని వినిపించారు. ఆయా గ్రా మాల్లో ఆటల పోటీలు నిర్వహించారు. వీధుల్లో యువకులు రంగులు చల్లుకొని సంతోషంగా గడి పారు.

మహానంది: ఈస్టర్ పండుగను పురస్కరించుకుని మహానంది, బండిఆత్మకూరు మండలాల్లోని పలు చర్చిలలో తెల్లవారుజామున నుంచే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు.


బ్రాహ్మణకొట్కూరులో ఈస్టర్ వేడుకల్లో పాల్గొన్న బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, దారా సుధీర్


ఆత్మకూరులో పండుగ సందర్భంగా రంగులు చల్లు కుంటున్న క్రైస్తవులు

వలంటీర్ల సేవలు నిలుపుదల బాధాకరం

మహానంది: ప్రతి నెలా ఒకటో తేదీన వృద్ధులు, విక లాంగులతో పాటు అర్హులైన వారికి ఇంటి వద్దకే వెళ్లి పింఛను అందిస్తున్న వలంటీర్ల సేవలు నిలుపుదల చేయడం బాధాకరమని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కొమ్మా మహేశ్వరరెడ్డి అన్నారు. ఆది వారం ఆయన మాట్లాడుతూ ఈసీ తీసుకున్న నిర్ణ యంతో కోట్లాది మంది ఇబ్బందులకు గురి కావాల్సి వచ్చే పరిస్థితి ఉందన్నారు. రాజకీయ కక్షతో ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న కుట్రలో భాగంగానే ఈసీకి ఫిర్యాదు చేశాయన్నారు.

భక్తులకు సేవ చేయడం అదృష్టం


కన్నడిగులకు నీ ప్యాడ్స్ పంపిణీ చేస్తున్న రామలింగేశ్వరరెడ్డి, నాయకులు

పాములపాడు: ఏ కులమైనా, ఏ మతమైనా భక్తు లకు సేవ చేయడం అదృష్టమని వైఎస్సార్‌సీపీ మం డలాధ్యక్షుడు రామలింగేశ్వరరెడ్డి అన్నారు. శ్రీశైలం భ్రమరాంబా మల్లికార్జున స్వామి వార్ల దర్శనమై కాలినడకన వెళ్తున్న భక్తులకు ఆదివారం మండలం లోని జూటూరు గ్రామం వద్ద మోకాలి ప్యాడ్స్ పం పిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ భక్తుల కోసం గ్రామానికి చెందిన బలిజ తిరుపాలు రూ.25వేల విలువ చేసే నీ ప్యాడ్స్ అందించడం అభినందనీ యమన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ కార్యదర్శి మధుసూదన్‌రావు, గోపాల్, మద్దిలేటి, ఉపేంద్ర, వజీర్, బషీర్ తదితరులు పాల్గొన్నారు.